**SET - I** **VIII-01T(A)**

# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016-2017

## ప్రథమ భాష - తెలుగు

## సమాధాన సరళి

## పార్ట్ - ఎ & బి

**తరగతి : 8** **మార్కులు : 80**

## పార్ట్ - ఎ

**I అవగాహన - ప్రతిస్పందన :**

**1. పద్యపూరణ, భావం**

ఊరూరం జనులెల్ల భిక్షమిడరో, యుండం గుహల్గ ల్గవో
చీరానీకము వీధులం దొరకదో శీతామృత స్వచ్ఛవాః
పూరం జేరులు బారదో తపసులం బ్రోవంగ నీవోపవో
చేరం బోవుదు రేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

**భావం:** శ్రీకాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా ఇంత బిచ్చం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి నదులలో తియ్యని నీరు ఉంది. మానవులను కాపాడటానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తున్నారో తెలియడంలేదు.

**(లేదా)**

ఆయత పక్షతుండహతి నక్కులశైలము లెల్ల నుగ్గుగా
జేయు మహాబలంబును ప్రసిద్ధియునుంగల నాకు నీ పనిం
బాయకవీపునం దవడు బాముల మోవను, వారికింబనుల్
సేయనునేమి కారణము సెప్పుము దీని బయోరుహాననా!

**భావం:** పద్మం వంటి ముఖం కలిగిన తల్లీ! విశాలమైన రెక్కలతో, వాడి అయిన ముక్కుతో కులపర్వతాలన్నిటినీ పిండిగా చేయగల గొప్ప బలం, కీర్తిగల నేను, నీచమైన పాములను ఎల్లకాలం వీపుమీద మోయడానికి, వాటికి సేవలు చేయడానికి కారణమేమిటో చెప్పు.

**పరిచిత గద్యం - ప్రశ్నలు జవాబులు**

2. గబ్బిలాలు ప్రతి ధ్వనులను అతి తక్కువ కాలంలో విశ్లేషిస్తాయి.
3. సమాచార రంగంలో మనకన్నా జంతువులే ముందున్నాయి.
4. తిమింగలాలకు డాల్ఫిన్‌లకు ఇకో లొకేషన్ శక్తి విశ్లేషణశక్తి ఎక్కువ వుంది.
5. దేని వినికిడి శక్తి మనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది?

   (ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాస్తే మార్కు ఇవ్వవచ్చును)

**అపరిచిత గద్యం - ప్రశ్నలు జవాబులు**

6. మాతృభాష ద్వారా విద్యాబోధన చేయడమే సహజమైన పద్ధతి.
7. ఈశ్వరచంద్రుడు వంగభాషలో వాచకములు రాసెను.
8. వీరేశలింగం గారు ఒకవైపు సంఘసంస్కరణ చేయుచూ, మరొక వైపు భాషాసేవ చేసి మహనీయులయ్యారు.
9. వీరేశలింగం పంతులు గారి బిరుదు ఏమిటి?

   (ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాస్తే మార్కు ఇవ్వవచ్చును)

**పరిచిత పద్యం - ప్రశ్నలు జవాబులు**

10. పొలాలు హలాలతో దున్నుతారు
11. రైతులు తమ బలాన్ని ధరిత్రికి బలికావిస్తారు.
12. రైతుల ఘర్మజలానికి (రైతుల చెమటకు) ఖరీదుకట్టలేమని కవి అన్నాడు.
13. జగానికంతా సౌఖ్యాన్ని నింపేదెవరు.

    (ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాస్తే మార్కు ఇవ్వవచ్చును)

**అపరిచిత పద్యం - ప్రశ్నలు జవాబులు**

14. రాజుకత్తి రక్తాన్ని కురిపిస్తుంది.
15. యావత్ప్రపంచాన్ని రాజు పాలించగలడు.
16. ఇహము-పరమును కవి పాలించగలడు.
17. సుధలు కురిపించేది ఏది?

    (ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాస్తే మార్కు ఇవ్వవచ్చును)

## II వ్యక్తీకరణ -సృజనాత్మకత :

18. అజంతా చిత్రాలు పాఠ్యభాగ రచయిత శ్రీనార్ల వేంకటేశ్వరరావుగారు. కాలం 19వ శతాబ్దం. రచనలు: నరకంలో హరిశ్చంద్రుడు, నార్లవారిమాట. వీరు పత్రికా సంపాకులుగా ఖ్యాతి పొందారు.

19. ఎంత చదువు చదివినా, అందులోని అంతరార్థాన్ని, మనోజ్ఞతను గ్రహించలేనప్పుడు ఆ చదువు వ్యర్థం. దాన్ని గుణవంతులు మెచ్చుకోరు. ఎంతబాగా వంటచేసినా దానిలో తగినంత ఉప్పులేకపోతే అది రుచించదు కదా!

20. హరిశ్చంద్రుని గుణగణాలు

మహా పరాక్రమవంతుడు. పదహారు రకాల దానాలు చేసేవాడు. వినయాన్ని అలంకారంగా కలవాడు. వివేకమునే సంపదగా కలవాడు. కీర్తి వైభవాలు కలవాడు. ధనుర్వేద విద్యలో ఆరితేరినవాడు. మేఘంలా గంభీరమైన వాడు. సముద్రం అంతటి దయకలవాడు. సర్వశాస్త్రాల సారం తెలిసినవాడు. సత్యం తప్పనివాడు. ఆడిన మాటకు విలువనిచ్చేవాడు.

(లేదా)

డా. సి. నారాయణరెడ్డిగారు తల్లి యొక్క గొప్పదనాన్ని ఈ విధంగా చెప్పాడు.

- మొండి చేసే చిన్న పాపాయిని, మంకుపట్టు పట్టే బడుద్దాయిలను బతిమాలి, బుజ్జగించి ప్రేమను పంచేది అమ్మ.
- పిల్లలు చేసిన అల్లరిని చిరునవ్వుతో భరించాలి.
- బాధలను, నొప్పిని ఓర్చుకోవాలని, సర్దుకోవడం నేర్చుకోవాలని తెలియజేసిన అమ్మను గౌరవించాలి.
- ఆకలైనప్పుడు ఆకలిని, తన వెలుగులతో ప్రేమానురాగాలు పంచిన అమ్మ ఎంతో గొప్పదని తెలియజేస్తున్నాడు.

21. శాస్త్రదృష్టి అనగా ఏదైనా ఒక అంశాన్ని పరిశీలనగా, సాంకేతికంగా పరిశీలించడం ఎందుకంటే పైకి కనిపించిన విధంగా కొన్ని ఉండవు దానిలో అంతర్లీనంగా ఉన్న విషయాన్ని పరిశీలనతో, ఆధారాలతో పరిశీలించడాన్ని శాస్త్ర దృష్టి అంటారు.

సాధారణ దృష్టి అనగా ఉన్నదాన్ని ఉన్నట్లుగా యథాలాపంగా చూడడం. అందులో కొన్ని పైకి ఒక రూపంగా కనిపించి అంతర్గతంగా దాని లక్షణాలు వేరుగా ఉంటాయి.

కావున శాస్త్రదృష్టి, సాధారణ దృష్టి ఒక్కటే కాదు.

(లేదా)

కుటుంబ వ్యవస్థ బాగా కొనసాగాలంటే మనం చేయలవలసినవి ఏమనగా

కలసిఉంటే కలదు సుఖం అనే సూత్రం పాటించాలి. వ్యక్తి మనోభావాలకు భిన్నంగా ఉన్న కుటుంబానికి పనికి వచ్చే వాటిని పాటించాలి. స్వార్థపరతకు తావివ్వకూడదు. వ ం న అనే భావన అందరిలోనూ ఉండాలి. అందరూ శ్రమను పంచుకోవాలి. ఆపాయ్యయత, అనురాగాలతో ఉండాలి. పరోపకార గుణం కలిగి ఉండాలి.

22. పెద్దాపురం ప్రభువు పేరు శ్రీశ్రీశ్రీశ్రీ వత్సవాయి చతుర్భుజ తిమ్మ జగపతి మహారాజు.

పెద్దాపురం ప్రభువు చాలా సరసుడు. అతని దర్శనం అయ్యేవారికి కష్టాలు తీరిపోతాయి. అతను దక్షిణ దేశమంతటికీ జాతి రత్నంగా పేరుపొందాడు. పెద్దాపురం మహారాజుగారికి గులాబి అత్తరంటే చాలా ఇష్టం. పెద్దాపురం ప్రభువంటే అత్తర్లమ్మే వాడికి చాలా గౌరవం. మహారాజు యొక్క రసికత ఢిల్లీలో కూడా గుబాళించింది.

(లేదా)

- పుట్టన్న దంపతులు ఎవరికి పెళ్లైనా మధుపర్కాలు నేసి ఇస్తారు.
- ఆవూరి పెద్దకాపు పాపయ్య గారింట్లో పెళ్ళికి మధుపర్కాలు ఇవ్వాలనుకున్నారు.
- తమ ఆవును అమ్మి మధుపర్కాలను నేసి ఇచ్చారు.
- పాపయ్యగారి అల్లుడు దయామయుడు.
- ఆ ఆవుకు డబ్బులిచ్చి తనే విడిపించుకొని వచ్చి పట్టన్న దొడ్లో కట్టేశాడు.
- అదేమిటని పుట్టన్న అడిగాడు మీధర్మం కోసం మీరు ఆవును అమ్మితే నాధర్మం కోసం నేను కొని తెచ్చి మీకిచ్చాను అన్నారు.
- తమవంటి యువకులకు త్యాగం, ధర్మం, నేర్చుకోవడం అవసరమన్నాడు. ఈ విధంగా అల్లుడు మంచితనానికి మారుపేరుగా నిలిచాడు.

23.

| | | |
|---|---|---|
| ప్రకటన శీర్షిక | – | 1 మార్కు |
| తేది | – | 1 మార్కు |
| స్థలం | – | 1 మార్కు |
| సమయం | – | 1 మార్కు |
| ఆకర్షణీయంగా రాసిన విషయం | – | 4 మార్కులు |

(పద్యాల తోరణం పోటీ)

(లేదా)

| | | |
|---|---|---|
| ఉపోద్ఘాతం | - | 2 మార్కులు |
| విషయవిశ్లేషణ, వర్ణనలు | - | 4 మార్కులు |
| ముగింపు | - | 2 మార్కులు |

## పార్ట్ - బి

### III భాషాంశాలు (20×1= 20 మార్కులు)

24. తల (ఎ)
25. నిలయం (సి)
26. నిజం (బి)
27. తరంగం – అల (సి)
28. శాస్త్రం (ఎ)
29. సింహం (సి)
30. అమృతం – పాలు (డి)
31. రాజు (ఎ)
32. మిత్రుడు (సి)
33. అమ్రేడితసంధి (బి)
34. సవర్ణదీర్ఘసంధి (ఎ)
35. దొంగ వలన భయం (సి)
36. సప్తమీ తత్పురుషం (ఎ)
37. ఉపమాలంకారం (ఎ)
38. శాంతి ప్రజల చేత కోరబడుచున్నది (డి)
39. రమ అందమైనది, తెలివైనది (బి)
40. క్వార్థం (ఎ)
41. వర్తమానకాలం (ఎ)

42.,43. : అర్థవంతమైన వాక్యాలతో పదప్రయోగం చేస్తే మార్కులు ఇవ్వవచ్చును.